501068901

భక్తి అనగా రాగతాళములతో భజనలు చేయుటంకాదు. జ్ఞానమనగా కేవలము ముక్కు మూసుకుని, బట్టకప్పుకొని మూలను కూర్చోటంకాదు. జపమనగా కేవలము వేళ్లతో మాలను త్రిప్పుతూ చెవులతో అనేక విషయములు వింటూ కన్నులతో జగత్తును చూడుటంకాదు. మనోవాక్కాయ కర్మల చేత భగవంతుని ప్రేమించుటయే భక్తి. ఇట్టి పవిత్రమైన భక్తి యొక్క లక్షణాలతో కేవలము మన ప్రాకృతమైన బుద్ధులచేత వాటిని అపవిత్రము గావించుకొటానికి ప్రయత్నిస్తున్నాము. దేహము అశాశ్వతము. మనస్సు అనిశ్చలము. బుద్ధి కేవలము ప్రాకృత కర్మల ననుసరించేది. ఇలాంటి అనిత్యము అశాశ్వతము అసత్యమైన మనో బుద్ధుల కాయము చేత మనము నిత్యసత్యమైన భగవత్తత్వాన్ని గుర్తించటము అసాధ్యము. నిత్యసత్యమై నిరుపాధికమై దివ్యత్వము తనయందే వుంటున్నది. మానవ జన్మ చాలా దుర్లభమైనది. పవిత్రమైనది. కాని ఇట్టి మానవ జన్మ ధరించి కూడను మనము ఆత్మాన్వేషణ వదలి అన్నాన్వేషణ కోసం ప్రాకులాడుతున్నాము. కానీ ఇట్టి పవిత్రమైన జీవితములో సిరిని మాత్రమే తలంచుచున్నాము కాని హరిని తలంచటంలేదు. మన జీవితమంతా కూడను లక్ష్మి వుపాసన సలుపుతున్నామే గాని లక్ష్మీపతి ఉపాసనకు యేమాత్రం ప్రాకులాడుటంలేదు లక్ష్మియే మనకు ఆధారమని ప్రధానమని వాదిస్తున్నాము గాని లక్ష్మీపతియైన తత్వాన్ని మనము గుర్తించుకొటంలేదు.

గొప్ప విద్వాంసుడు, జ్ఞాని, తపస్వి, మహాభక్తుడు రావణుడు. అతనికంటె విద్య ఎక్కువ చదివినవారు జగత్తులో ఎవ్వరూ లేరు. 64 విద్యలు అభ్యసించినవాడు రావణుడు. ఎన్ని విద్యలు అభ్యసించి ఏమి ప్రయోజనము. కాని తన ఇంద్రియములకు తాను దాసుడైనాడు, విద్యల నభ్యసించినవాడు విద్వాంసుడు కావచ్చు గాని జ్ఞానముగల జ్ఞాని కాలేడు. జ్ఞానికి విద్యకు వ్యత్యాసము వుంటున్నది. జ్ఞాని అనగా ఇంద్రియములు అరికట్టుకొన్నవాడు. ఇంద్రియములను స్వేచ్ఛావిహారము సలుపుచు అనేక విధములైన ప్రాకృత విద్యలు అభ్యసించేవాడు విద్వాంసుడు కావచ్చు. కనుక ఇలాంటి విద్యలన్నీ పొట్టకూటి నిమిత్తమై పనికివచ్చేవి తప్ప నిత్యసత్యమైన ఆత్మతత్వమును గుర్తించుటకు సాధ్యము కాదు. పవిత్రమైన భక్తిప్రపత్తులతో నిత్యము ఆరాధన సలిపే వ్యక్తి గొప్ప గుణశీలుడు. అట్టి గుణములు వర్ణించుటకు ధనపతికి గాని, భూపతికి గాని, లేక విద్యాపతికి గాని సాధ్యము కాని వంటివాడు. సర్వసుగుణములు వర్ధిల్లుచుండినవాడు ఒక విద్యార్థి అతనే ప్రహ్లాదుడు. ప్రహ్లాద. ప్ర అనగా వికాసముతో వుండినటువంటిది. హ్లాద అనగా ఆనందము. ఆహ్లాదము. నిరంతరము విశాలమైన విజృంభిం

చే ఆహ్లాదములో వుండే వాడు. అతని భక్తిప్రపత్తులు యీ రీతివి.

నీరు త్రాగుతూ, అన్నము భుజిస్తూ నిద్రిస్తూ నడుస్తూ మాటాడుతూ ఆడుతూ పాడుతూ నిరంతరమం హరి చింతనలోనే వుండే వాడు. ఈ వుత్తమ మార్గము లోపల ప్రయాణము చేసే పుత్రుని చూచి తండ్రి విసుగు చెందాడు. ఈ విధముగా యీ కుమారుని వదలి పెట్టినప్పుడు కేవలము పిచ్చివాడుగా మారిపోవచ్చు అనే వుద్దేశ్యముతో మంచి కఠినమైన గురువును పిలిపించి చండ అమార్కులు వారి పేర్లే చండాలురుగా వుంటున్నారు. చండా అమార్కులు అనగా మార్పులేని వారు. ఇలాంటి వారిని పిలిపించి వారికి అప్పచెప్పారు ప్రహ్లాదుని. వీరు తమ జీవనోపాధి నిమిత్తమై హిరణ్యకశిపుని ఆశ్రయించిన వారేగాని జీవితపరమావధి నిమిత్తమై ఆశ్రయించిన వారు కాదు. వారు బోధించినది యేమిటి? దేవుడంటే హిరణ్యకశిపుడే. దివ్యమైన శక్తి అనగా హిరణ్యకశిపుని శక్తియే దివ్యమైన శక్తి. సర్వజ్ఞుడు ఎవరంటే హిరణ్యకశిపుడే. సర్వవ్యాపకుడు ఎవరంటే హిరణ్యకశిపుడే. ఈ విధమైన హిరణ్యకశిపుని ప్రోద్బలము చేత అతనిని ప్రసన్నుని గావించుకొనే నిమిత్తము యీ గురువులు యీ విధమైన బోధలు సలుపుతూ వచ్చారు. కానీ చిన్న పిల్లవానికి హిరణ్యకశిపుడు గురువును పిలచి ధర్మ అర్థ కామములు యీ మూడింటిని మాత్రమే నా కుమారునికి బోధించాలి. వివాహమైన వారి జీవిత చర్య అంతా కూడను అర్థకామముల చేతనే బోధించి యీ పిల్లవాని హృదయము మార్చాలి అన్నాడు. ఈ విధమైన విరుద్ధమైన బోధలు సల్పటానికి చండామార్కులు పూనుకున్నారు. ఆటా చర్చలేని సమయాన్ని పురస్కరించుకొని ప్రహ్లాదుడు తోటి బాలురను చేరి ఆడుకోటానికి పోకుండా వారికి నిత్యసత్యమైన హరి చింతనను వారికి బోధించేవాడు.

పిల్లలకు బోధించేవాడు. మన teachers మనకు సరియైన విద్య తెల్పటం లేదు. లోక సంబంధమైన వాంఛల చేతను, భోగముల చేతను మరింత బంధులో మనలను ప్రవేశ పెడుతున్నారు. ప్రాపంచిక సంబంధమైన విషయవాసనల లోపల పశుపక్షి మృగాదులు కూడను ప్రవేశపెడుతున్నాయి. జంతూనాం నరజన్మ దుర్లభమ్. దీనిలో వున్న విశిష్టత ఏమిటి? మానవుడై పుట్టి పశుపక్షి మృగాదుల వలె యీ భోగములకై ప్రాకులాడటం సరియైన ధర్మం కాదు. మన జీవితమంతా హరికి అర్పితము కావాలి. దానికి మించిన ఘనత మరొకటి లేదు. అని యీ విధంగా బోధిస్తూ వచ్చాడు ప్రహ్లాదుడు. పిల్లలారా! మనము మానవ మాత్రులము. మాధవుని వారసులము. ఈ వారసత్వానికి మనము యేమి ప్రయత్నము చేస్తున్నాము. మన సిరిసంపదలన్ని అర్థము కామము కాదు. భక్తియే మన ప్రధానమైన గమ్యము. ధర్మమే మన ప్రధానమైన నడక. ప్రేమనే మన హృదయము యొక్క విశాలత. ఈ మూడింటి తత్వము చేత బంధింప బడిన వారము మానవులము. కనుక మనము మనోవాక్కాయములను పవిత్రముగావించి త్రికరణ శుద్ధిలోపల త్రిమూర్తిని దర్శించటమే మన యొక్క

501068903

కర్తవ్యము. ఈ బోధలంతా యీ చండామార్కులకు మహా బోధలుగా కనుపించాయి. కాని వీరు అర్థకామములు అనేక విధములుగా బోధిస్తూ వచ్చారు.

ఒకానొక సమయములో పల హిరణ్యకశిపుడు ప్రహ్లాదుని తన దగ్గరకు తీసుకొని రమ్మన్నాడు. ఎంతవరకు చదివాడు ఏమి నేర్చుకొన్నాడు అనే విషయమును గుర్తించటానికి అనేకరకములుగా ప్రయత్నము చేశాడు. చండామార్కులు అనేక రకములుగా గట్టిగా బోధించి నీ తండ్రి అడిగిన దానికి చక్కగా జవాబు నివ్వాలి. హరిని స్మరించకూడదు. భగవంతుని పేరు ఏమాత్రము ఎత్తకూడదు. భగవంతుడు అంటే హిరణ్యకశిపుడు అని మాత్రమే చెప్పాలి. ఈ జగత్తుకు అధిపతి ఎవరంటే హిరణ్యకశిపుని చూపించాలి. వీరు యిలాంటి బోధలు చేసి చేసి సమీపానికి వచ్చేంతవరకు యీ బోధలు చేశారు. కాని సామాన్యమైనవాడు కాడు ప్రహ్లాదుడు. బయటపోయిన తక్షణమే దుర్మార్గులు బోధించే బోధలు వినేవాడు కాదు. చిన్నవాడైనప్పటికి గొప్ప హృదయము కలిగినవాడు ప్రహ్లాదుడు. ఇలాంటి దొడ్డ బుద్ధి కలిగినవాడు కనుకనే యిలాంటి గొడ్డు బుద్ధికి అవకాశము ఇవ్వలేదు. హిరణ్యకశిపుడు పిలిచాడు. దగ్గరకు పిలిచి తొడపైన కూర్చుండబెట్టుకొని అనేక రకములుగా ప్రశ్నించాడు. నాయనా నీవు చదివిన చదువులలో ఏదో ఒక్క విషయము చెప్పమన్నాడు

చదివించిరి నను గురువులు
చదివితి ధర్మార్థ ముఖ్య శాస్త్రంబులునే
చదివినవి కలవు పెక్కులు
చదువులలో మర్మమెల్ల చదివితి తండ్రీ!

మోక్షాన్ని చెప్పలేదు. ఎందుకంటే యిది సత్యమే. గురువులు బోధించింది అదే ధర్మార్థ కామములు మాత్రమే. అన్ని అనుభవించటమే ధర్మము అన్నారు. ఈ ధర్మము చేత అర్థాన్ని సాధించటము ఈ సాధించిన అర్థమును కామములో అనుభవించటము, ఏదో ఒకటి శ్లోకముగా చెప్పమన్నాడు. తాను చక్కగా కనులు మూసుకున్నాడు

కమలాక్షు నర్చించు కరములు కరములు
శ్రీనాథు వర్ణించు జిహ్వ జిహ్వ
సురరక్షకుని జూచు చూడ్కులు చూడ్కులు
శేషశాయికి మ్రొక్కు శిరము శిరము
విష్ణు నాకర్ణించు వీనులు వీనులు
మధువైరి దవిలిన మనము మనము
భగవంతు వలగొను పదములు పదములు
పురుషోత్తముని మీది బుద్ధి బుద్ధి
దేవదేవుని జింతించు దినము దినము
చక్రహస్తుని బ్రకటించు చదువు చదువు

501068904

కుంభి నిధవు జెప్పెడి గురుడు గురుడు
తండ్రి హరి జేరు మని యెడి తండ్రితండ్రి.

హరి చేరు నాయనా అని బోధించేవాడు తండ్రిగాని, సిరిసంపాదించు నాయనా అని చెప్పేవాడు తండ్రి కాదు. ఈ విధముగా ఒక్క శ్లోకము లోపలనే గురువులకు, తండ్రులకు, చదువుకు అన్నింటికి కూడా ఒక విధమైన పెద్ద బాంబు వేసినట్లు వేశాడు. ఒరే పిచ్చివాడా! దేవుడు దేవుడు హరి ఎక్కడ వున్నాడురా మండి పడ్డాడు హిరణ్యాక శిపుడు. వినాశకాలే విపరీత బుద్ధి యింకరా బోతున్నది. ఎక్కడ వున్నాడు భగవంతుడు. చిరునవ్వులు నవ్వుతూ. ఇందుగలడందులేడను సందేహము వలదు అన్నాడు. ఎక్కడ చూచినా వున్నది ఒకడే. నీవు నేను కేవలము భ్రాంతులే. వున్నది ఒకడే యొకడు. అక్కడ ఎక్కడ చూచినా. ఒక్కడే వున్నాడు. ఈ తత్వాన్ని గుర్తించుకోలేని అంధుడై పోయినావు నీవు. తండ్రి అనే మాత్రము గౌరవము లేకుండా చక్కగా వేదాంత ప్రబోధనలు పలుకుతూ వచ్చాడు. మెడబట్టి అవతలకు నెట్టాడు కుమారుని.

ఈ విధముగా నారదుడు బోధిస్తూ వచ్చాడు ధర్మరాజుకు. ధర్మజునికి చాలా బాధ కలిగింది. పవిత్రమైన గుణవంతుడు, గుణశీలుడు సర్వసద్గుణములతో మహా వ్యక్తిగా వుండిన యీ కుమారుని చూచి ఆనందించక యీ దుర్మార్గుడు అట్టి కుమారుని హింసించుటకు పూనుకోటము సరియైనదా! ఇది చాలా అన్యాయముగా వుంటున్నదన్నాడు. అప్పుడు నారదుడు చెప్పాడు. సుఖములకు దుఃఖము [illegible] మంచి చెడ్డ యివి రెండు అభావములతో కూడి వుంటాయి ఇవి కేవలము ఒకదానికొకటి ప్రతిబింబములు. ఇది లేకుండా అది వుండటానికి వీలుకాదు. భగవంతునికి కోపముగాని యింకే విధమైన ద్వేషముగాని లేదు. అతనికి అనుగ్రహము లేదు ఆగ్రహము లేదు. కేవలము ఒక నిలువుటద్దము వంటివాడు భగవంతుడు. నీ కర్మలే నీకు ఆ reactionగా వస్తున్నాయి. కేవలము ఆ అద్దము నుండి వచ్చే ప్రతిబింబాలు అన్ని నీవే. కనుక నీ ప్రతిబింబము అద్దానికి దోషములంతా నీలోనే వుంటున్నాయి. ఈ రకముగా బోధిస్తూ వచ్చాడు. ఇంతే కాకుండా నారదుడు ప్రహ్లాదుని యొక్క విద్యాప్రవృత్తులు గురించి చక్కగా వినయమైన మార్గములో ప్రబోధిస్తూ వచ్చాడు. ఇలాంటి గొప్ప బుద్ధులు రావటానికి కారణము యేమిటి? కేవలము తల్లి తండ్రుల వల్ల కాదు. ఇతను లీలావతి గర్భములో వుండినప్పుడు నారదుడు అనేక విధములైన వేదాంతములలో బోధిస్తూ వచ్చాడు. ఆ వేదాంతము యొక్క భావములంతా కూడను, విందుచూలుగా వున్నప్పుడు ఆ భావములంతా లోపల ప్రవేశించాయి. అందుకోసమే పూర్వకాల మందు ప్రాచీన సాంప్రదాయము లోపల గర్భవతులైన స్త్రీలకు ఎప్పుడూ మంచి కథలు చెప్పేవారు. మార్కండేయ చరిత్ర ప్రహ్లాద చరిత్ర శ్రీరామ చరిత్ర యిలాంటి పవిత్రమైన కథలు చెప్పేవారు. ఇవన్నీ పోయి యీనాటి సంస్కారమంతా చేరటానికి కారణము ఏమిటి? వారికి ఎలాంటి చెడ్డ భావములు రాకుండా నిరంతరము ఆనందములో వుల్లాసములో వుండే రీతిగా వారము వారము వారికి యేదో పండుగలు చేసేవారు. ఏ దుర్భావములు వారికి

అవమానము లేకుండా వుండేటట్లుగా నిరంతరము వారికి కళ్యాణకరమైన కథలు బోధిస్తూ వుండే వారు. రాక్షస పత్నియైన లీలావతికి కూడను యీ నారద బోధ వలన అహృదయములో కలిగిన మార్పు కుమారునికి కలిగింది. ఈనాటి పిల్లలు దుర్మార్గముగా వుండటానికి కారణం ఏమిటి? ఈ దుర్బుద్ధులలో ప్రవేశించుటకు కారణం ఏమిటి? ఈ దురభ్యాసములు అభివృద్ధి పరచుకోటానికి కారణం ఏమిటి? ఈ దుస్సంగములో చేరటానికి వుల్లాసపడే మూలకారణము ఏమిటి? అమ్మలు గర్భములో వున్నప్పుడు ఒకటికి రెండు సినిమాలు చూస్తారు. ఆ సినిమాల్లో వున్న భావాలు వీళ్ళలో ప్రవేశిస్తాయి. కనుక బిడ్డలంతా సినిమా బిడ్డలే పుడుతున్నారు. ఈ దుర్గుణములు, దురాలోచనలు, దుశ్చింతలు యివన్నీ సినిమాల వలనే వస్తున్నాయి. కనుక వీటి కన్నింటికి మూల కారణము తల్లి తండ్రులే. అయ్యో నా కొడుకు నా మాట వినటం లేదు. అయ్యో నేను చెప్పినట్లుగా నడుచుకోటంలేదే. కారణం ఏమిటి? అమ్మనాన్నలు మంచిగా వుంటుంటే బిడ్డలు చెడిపోటానికి అవకాశమే లేదు. ఏ విధమైన సంస్కారము లోపల ప్రవేశిస్తుందో ఆ సంస్కారములను తగిన ప్రవర్తన ప్రారంభమవుతుంది. కనుక పునాదిలోపలనే మార్పు కలుగుతూ రావాలి. మొక్క సొట్టైతే చెట్టు సొట్టగానే వస్తుంది. కనుక ప్రారంభమునుండి భారతీయుల యందు యనేక సంస్కారములు ప్రారంభమవుతూ వచ్చాయి. సంస్కారమంటే ఏమిటి? ఏదో ఒక నూతనమైన చట్టము కాదు. నూతనమైన శాసనము కాదు. పుట్టినది పుట్టినట్లుగా వుండకుండా వాటికి సుగుణములను చేర్చి మనిషికి అనుగుణమైన మార్గములో ప్రవేశపెట్టటము. దుర్జ్ఞానములు దూరము చేసి సద్జ్ఞానములు పోషించుటయే సంస్కారము. దుర్గుణములను దూరము చేసి సద్గుణములను పెంచుకోటమే సంస్కారము.

ఒక చిన్న ఉదాహరణము. పుట్టిన ప్రతి పదార్థము కూడను అట్లే భుజించటానికి గాని అనుభవించటానికి గాని వీలుకాదు. విలువలేని వస్తువునకు విలువ కలిగించటానికి వీలు కలుగుతుంది. ఒక చిన్న ఉదాహరణము. వడ్లు మనము పండించాము. కాని పండించిన వడ్లు అట్లే మనము భుజించటానికి ప్రయత్నించము. ఆ పొట్టును పైన తీసి, వాటిని చక్కగా పచనము చేసి తరువాతనే రుచికరమైన పదార్థము చేర్చి భుజిస్తున్నాము. పుట్టినది పుట్టినట్లుగా వుంటుంటే తక్కువ వెలగా వుంటుంది. దానిని బియ్యముగా మార్చినప్పుడు వెల అభివృద్ధి అవుతుంది. వడ్లు మూట 50 రూపాయలైతే బియ్యము మూట 500 అవుతుంది. దీనికి సంస్కారము చేర ఎంత విలువ పెరిగింది చూడండి. ఈ విధముగా బంగారు మట్టిలో పుట్టింది. రాతిలో పుట్టింది. ఇది ఒక కల్తీ బంగారముగా వుంటున్నది. దానిని పూర్తి కరగించి అన్నివిధముల పరిశుద్ధము చేసినప్పుడు యిది అపరంజిగా మారిపోతుంది. ఈ అపరంజిగా మారినప్పుడు విలువ అధికమై పోతుంది. అదే విధముగా ప్రతి మానవత్వమునకు పశుత్వము, దానవత్వము, మానవత్వము యీ మూడు చేరి వుంటున్నాయి. మనము యీనాడు దానిని పవిత్రము

501068906

గాలించాలంటే పశుత్వమునుండి మానవత్వానికి రావాలి. మానవత్వమునుండి దైవత్వానికి రావాలి.
కాని యీనాటి విద్యలన్నీ కూడను మానవత్వమునుండి పశుత్వమునకు మార్చేస్తున్నాయి.
కనుక దీనికి కొన్ని విధములైన సంస్కారములు అత్యవసరము. ఆ సంస్కారములు లేకపోవటం
చేతనే మానవత్వములో ఎన్ని విద్యలు వుండినప్పటికిని వారు కేవలము అవివేకులుగా రూపొం
దుతున్నారు. కాని సంస్కారమనేది పూర్వమునుండి పవిత్రమైనదిగా వుండినప్పుడు వారికి యే
సంస్థలయందు చేరినప్పటికి, ఎలాంటి సంఘములో చేరినప్పటికి యేవిధముగా మార్పుకలు
గదు. ఎలాంటి మిత్రులతో కూడను తాను మార్పు చెందడు. తన భావమును మార్చుకోడు. ఇ
తర భావమును పట్టడు. ఇదే సరైన సంస్కారము. అలాంటి సంస్కారము లేకపోవటం చేత
నే యిక్కడ ఒక విధముగా అక్కడ ఒక విధముగా మార్పుచెంది కేవలము పశువుకంటె హీన
మైపోతున్నాడు మానవుడు. కేవలము గ్రంధములు చదివి కంఠస్థము చేసి పరీక్షలలో మనము
మార్కులు తెచ్చుకోవచ్చును. మార్కులవలన డిగ్రీలు తీసుకోవచ్చును. ఈ డిగ్రీలు తీసుకు
న్నంత మాత్రమున విద్వాంసులమైపోయినామని గర్వించరాదు. కేవలము అజ్ఞానులమే
గాని విజ్ఞానులము కాము. ఇవి లేనినాడు మనము సమాజములో ప్రవేశపెట్టటానికి
అధికారములేదు. కేవలము ఆ డిగ్రీ తీసుకుపోయి పొట్టపోసుకుంటున్నాము. అది కాదు
మన విద్య. నిజమైన విద్య లోపలున్న ఆత్మానందమును మనము అభివృద్ధిగావించు
కోవాలి. మన ఆనందమంతా వస్తువులయందో జగత్తునందో ప్రపంచమునందో, సమా
జమునందో లేదు. మన పురుషార్ధమనేది కూడను సమాజములో లేదు. సర్వసంస్కా
రములు మనయందే వుంటున్నాయి. మానవుడు ఆశించే ఆనందము తనయందే
వుంటున్నది. తనయందున్న ఆనందమును విస్మరించి బయట ఆనందము నిమిత్తమై
మనము పాకులాడుతున్నాము. బయట ఆనందము ఎక్కడకూడను కానరాదు. తనయం
దున్న ఆనందమునే బయట నిరూపించి దానినే తిరిగి ఆనందముగా అనుభవించటా
నికి ప్రయత్నిస్తున్నాడు. మనము భుజించుచున్నాము. దీనిలో ఆనందము వుంది అను
కుంటున్నాము. యిది ఎంతవరకూ ఆనందమునిస్తుంది. కడుపునిండేంతవరకు ఆనందము
నిస్తోంది. కడుపునిండుతే దానిని అసహ్యముగా నెట్టివేస్తాము దూరముగా. యివంతా తాత్కా
లికమైన ఆనందములు. యిలాంటి ఆనందము ఆనందముకాదు. నిత్యమైన సత్యమైన ఆనం
దము ఆత్మానందము. దీనిని సంపాయించుకొని యీ లౌకికమైన ఆనందమునకు పాకులా
టు తప్పు లేదు. దానిని అనుభవించకుండా కేవలము అనిత్యము అశాశ్వతము అయిన
ఆనందముకోసం పాకులాడటం యిది అజ్ఞానము యొక్క లక్షణము.

ఎన్ని డిగ్రీలు మనము పొందుతున్నాము. ఈ డిగ్రీలు తీసుకున్నందువల్ల
ఫలితము యేముంటున్నది. లక్షలు కోట్లు సంపాయించవచ్చు. దీనివల్ల మనకు వచ్చే ఫ
లితము యేమిటి? నేను సుఖంగా జీవిస్తాను అంటాడు. ఎంతకాలము జీవిస్తాడు. కాని
యీ జీవితము శాశ్వత సుఖమును యిస్తుందా? ఈ ధనము పెరుగుతూ వుంటుంటే భయ

501068907

ము మరొకవైపున వెంటాడుతూ వుంటుంది. ఈ భయము ఒకవైపున ప్రయాణము చేస్తుంటే వెంట లోభత్వము వెంటాడుతుంది. ఈ లోభత్వము చేత బంధువులుగాని, మిత్రులుగాని, భార్యగాని ఎవరిని పూర్తి నమ్మరు. వారినే నమ్మలేనివాడు దైవమును యేరీతిగా నమ్మగలడు. కట్టకడపటికి తన నమ్మకమునే కోల్పోయి కేవలము దుర్బలుడుగా మారిపోతున్నాడు. ధనము కావలసిందే. ధనము వుండవలసిందే. కాని యేరీతిగా మనము సంపాయించాలి. ఎంతవరకు మనము సంపాయించాలి యీ యొక్క రెండు నియమాలు కూడా మనము పాటించాలి. ఎంతవరకు అవసరమో అంతవరకే మనము వుండాలి. ఏ విధమైన మార్గములో వుపయోగపెట్టాలో ఆరీతిగానే వుపయోగపెట్టాలి.

ధనమెచ్చిన మదమెచ్చును
మదమెచ్చిన దుర్గుణములు మానక హెచ్చున్
ధనము డిగిన మదము డుగును
మదము డిగిన దుర్గుణంబులు మానును వేమా!

శంకరాచార్యులు కూడను తన విద్యార్థులైన పదమూడు మందిని తీసుకొని కాశీ వెళ్ళాడు. ఈ 13 మంది స్నానము చేయటానికి గంగకు వెడుతున్నారు. ఒక చెట్టుక్రింద కూర్చున్నాడు ఒక మహా విద్వాంసుడు. అక్కడకు వెళ్ళి చూచారు. అతని కన్నులు మూసుకున్నాడు. పాణిని వ్యాకరణము చదువుతున్నాడు. విన్నాడు శంకరుడు. నాయనా! ఏమిటి నీవు చదువుతున్నావు అని ప్రశ్నించాడు. గ్రామరు అభ్యసిస్తున్నాను అన్నాడు. ఈ గ్రామరు అభ్యసించటం వలన నీకు లభించే ఫలితము యేమిటి అన్నాడు. ఈ వ్యాకరణ పండితుడుగా నేను తయారౌతాను అన్నాడు. ఈ వ్యాకరణ పండితుడైన దాని వలన నీకు యేమి ఫలితము అన్నాడు. నేను రాజాస్థానము లోకి వెళ్ళి గొప్ప కవిగా రూపొందుతాను అన్నాడు. ఈ కవిత్వము నేర్చుకోటం వలన వచ్చిన ఫలితము యేమిటి అన్నాడు. రాజు నుండి బహుమతులందుకొని నా కుటుంబముతో సుఖముగ జీవితము గడుపుతానన్నాడు. ఈ సుఖ జీవితము ఎంతకాలము గడుపుతావు అన్నాడు. చచ్చేంతవరకు యీ సుఖ జీవితాన్ని గడుపుతాను అన్నాడు. ఆ తరువాత యేమి చేస్తావన్నాడు. తెలీదు అన్నాడు. పిచ్చివాడా ధనము వుండినంత వరకు చెరువులో నీరు వుండినంతవరకు కప్పలు ప్రవేశిస్తాయి. నీవు ధనము వుండినంత వరకు భార్య బిడ్డలు బంధువులు అందరు కూడను నీ యింట్లో తిష్ట వేసుకుంటారు. ధనముడిగినా ఒక్కరు కూడా కన్నెత్తి చూడరు. ధనము అయిపోతే భార్య కూడా గౌరవించదు. పెట్టింది తిని నోరు మూసుకుని ఒక గదిలో వుండు అంటుంది. కొడుకులు కూడ మాట వినరు. ఈ పాటికి నీవు పడి వుండు పని మేము చూసుకుంటామని అంటారు. గౌరవ మర్యాదలు కూడను హీనము చేస్తారు. ఇదా నీకు ధనము వలన కలిగే ఫలితము. జ్ఞాన ధనము సంపాయించుకో నాయనా! అన్నాడు అప్పుడు ఆ పండితుడు చెప్పాడు

501068908

భజ గోవిందం భజ గోవిందం గోవిందం భజ మూఢమతే.
సంప్రాప్తే సన్నిహితే కాలే నహి నహి రక్షతి డుకృఞ్ కరణే.

ఆనాడు రక్షించదు నిన్ను. ఈ యవ్వనము క్షణకాలములో వదలి పోతుంది. Rainbow colou-rs మాదిరి పోతుంది. దేహము తెల్లవారి విచ్చిన పూవు సాయంకాలము వాడిపోయినట్లుగా వాడిపోతుంది. నీ సిరి సంపదలు మెరుపు మించినట్లుగా ఒక్క తూరి మించుతుంది. తక్షణమే drinkగాలా అందిస్తుంది. కాని నిత్యము మారని సత్యము ఒకటుంది. అదే నిజమైన ఆత్మానందము. దాని పైన లక్ష్యము నుంచుకొని లౌకికమైన విద్యలు నీవు ఎన్నైనా నేర్చుకో.

ఇవన్నీ ప్రాకృతమైన విద్యలే. ఒకటి ప్రవృత్తి రెండవది నివృత్తి. ఈ ప్రవృత్తి ఎప్పుడూ పునరపి జననం పునరపి మరణం, ఈ రెండింటిని అందించేది ప్రవృత్తి. కానీ నివృత్తి పునర్జన్మ నివృత్తే అనే మార్గాన్ని నిరూపిస్తుంది. పిచ్చివాడా! నీ జీవితము కేవలము బియ్యము పైన husk వంటిది. ఈ husk వున్నది ఎక్కడ పెట్టినా పునరపి జననం పునరపి మరణం మొక్కలుగా పుడుతుంటాయి. కనుక యీ husk తీసి వెయ్యి. పొట్టు తీసిన బియ్యముగా మారుతుంది. భుజించవచ్చు ఆనందముగా అనుభవించవచ్చు సంపాయించుకోవచ్చు. కాని దానికి పుట్టుక లేదు. ఇలాంటి చావు పుట్టుక లేనట్టి సత్యాన్ని గుర్తించటానికే నీ చదువు. కనుక నీ ఎప్పుడు తిరిగి చావటం పుట్టటం అయితే యింక నేర్చుకునేది యేమిటి? ఈ జీవితమనేది మీరు చక్కగా విచారిస్తే ఒక డైలీ న్యూస్ పేపరు వంటిది. ఈనాడు చూచిన న్యూస్ పేపరు రేపటి దినము waste paper కావాలి. చదివిన న్యూస్ పేపరునే చదివే మూర్ఖుడు ఎవరైనా వుంటారా? ఒక్క తూరి మనము చదివామంటే waste paper గా మారిపోతుంది. రెండవ దినము చదవకూడదు. తిరిగి పుట్టటం చావటం యీ రకంగా వుంటే ఏమిటిది. ఆ waste paper విలువ కొన్ని పొట్లాలకైనా పనికి వస్తుంది. మన జీవితము దానికి కూడా పనికి రాదు. గుణము లేని మానవ జీవితము కేవలము ఒక మృగముకంటె పక్షికంటె కూడను, చిన్న పురుగు కంటె హీనమైనది. వేటకుడు పక్షిని కొట్టుకొని చేతిలో పెట్టుకొని తీసుకుపోతుంటే మాంసాహారి దాని వెల ఎంత అని తీసుకుంటాడు. చేపని కొందంటే, కలకత్తాలో మీకు బాగా తెలుసు, ప్రతి వారు చేపలు చేత్తో పట్టుకుని పోతుంటారు. దానికి కూడా విలువ యిచ్చి కొంటారు. కాని చచ్చిన మనిషికి ఎవరైనా విలువ యిస్తున్నారా? చచ్చిన గోవు చర్మానికి విలువ యిస్తారు. కాని మనిషి చర్మానికి ఎవరైనా విలువ యిస్తున్నారా? పక్షి యీకలకు విలువ యిస్తున్నారు. యీ బొచ్చుకు ఎవరైనా విలువయిస్తున్నారా? ఎక్కడుంది విలువ? పులి గోరు వెల యిచ్చి కొంటున్నారు. నీ గోరు ఎవరు కొంటున్నారు? మృగము చర్మముతో చెప్పులు కుట్టి ధరిస్తున్నారు. నీ చర్మము చెప్పులకు కూడా పనికి రాదు. యిలాంటి మానవ జన్మమును యిలాంటి హీనమైన స్థితికి తెప్పించుకోటం! జీవితమును సార్థకమైన సేవలోపల మనము ప్రవేశపెట్టాలి. లక్షలు లక్షలు

501068909

సంపాయిస్తున్నము. సిరికోసమా మనము పుట్టి వుండేది. కాదు. కాదు హరికోసము పుట్టాము. ఆత్మభావము లేకుండా అన్న భావము వుంటుంటే వీడు కేవలము ఒక పాపియే. మానవులము అన్న సత్యాన్ని మీరు గుర్తించుకోటానికి ప్రయత్నించండి. పశువు కాదు. పశువు వలె తింటూ తిరుగుతూ ఆనందమును అనుభవిస్తుంటే మానవత్వానికి పశుత్వానికి బేధము యేమున్నది. ఒక యింటికి పది యిండ్లు కట్టుకోవచ్చు. ఒక డ్రస్సుకు పది డ్రస్సులు సంపాయించుకోవచ్చు. ఒక కారుకి పది కారులు సంపాయించుకోవచ్చు. చచ్చిపోయేటప్పుడు ఒక కారు వస్తుందా, ఒక డ్రస్సు వస్తుందా నీ వెంట వచ్చేవి నీ పుణ్యపాపములు రెండే. ఆనాడు ఏడ్చుకుంటూ కూర్చుంటే ప్రయోజనము లేదు కనుక నీవు చదివిన చదువులన్నియు సార్థకము గావించుకొనే మార్గములో ప్రవేశపెట్టాలి.

ఈ ప్రహ్లాదుడు ఒకనాడు సర్వసంగ పరిత్యాగియై యీ జగత్తు లోపల వుండే సత్యాన్ని గుర్తించాలని మంత్రులతో ప్రయాణమై పోయాడు. ఈ జడమైన జగత్తునందు చైతన్యమైన తత్వము ఎక్కడైనను కనుపిస్తుందా అన్నాడు. కావేరీ నది సమీపమందు అనేక కొండల మధ్యలో ప్రయాణము చేస్తున్నాడు నడకలో. అక్కడ ఒక వ్యక్తి సమాధినిష్ఠుడై పడిపోయాడు. రూపము సరిగా కనుపించటం లేదు. దుమ్ముతో ధూళితో కప్పబడి వుంది. కొండచెటవ కదులుతుండేమోగాని యీ వ్యక్తి కదలలేదు. ఆ విధముగా స్థంభింపబడి పోయినాడు. ప్రహ్లాదుడు ప్రశ్నించాడు. మహానుభావా! ఎన్ని సుఖములలోనో, ఎన్ని ఆనందములలో, ఎన్ని సౌఖ్యములలో వుండే మానవునకు యీ విధముగా నిశ్చింతగా వుండే స్థితి కలుగదు. ఈ త్యాగములోనే నీకింత భోగము కలుగుచున్నది. నీ పేరేమిటి! అతనే అజగరుడు. అజగరుడు చెప్పాడు. నాయనా, నా పేరు అజగరుడు. నేను నీవల్లె గొప్ప భోగాలు ఆనందాలు అనుభవించాను. దాంట్లో సత్యమైన సుఖము లేదనుకున్నాను. ఏ విధమైన ఆనందము కలిగినా దానికి విరుద్ధమైన దుఃఖము వెంటాడుతూనే వుంటుంది. అణుమాత్రము ఆనందము. ఘనమాత్రము దుఃఖము. అనంతమైన దుఃఖాన్ని అనుభవించాను. కానీ యీనాడు నా సర్వస్వము దైవానికి అర్పితము గావించుకున్నాను. ఈనాడు నేను అనుభవించే ఆనందము నేను యేనాడు అనుభవించలేదు. లేదనే బాధలేదు. అహం లేదు. వచ్చిన అయిష్టము లేదు. కావాలని ఆశ లేదు. తన యిష్టము ఎట్లనో అట్లనే జరుగనీయి. ఈ విధమైన స్థితిలో నేను వుండటం వలన నేను నిరంతరము ఆనందమును అనుభవిస్తున్నాను అన్నాడు. అటువంటి సత్యమును గుర్తించటానికి ప్రయత్నించినవాడు ప్రహ్లాదుడు. జగత్తులో యీ విధమైన భగవదనుగ్రహము ధనముతో లభించేది కాదు. విద్యలతో వచ్చేది కాదు. అధికారముతో స్వాధీనము చేసుకునేది కాదు. కనుకనే కేవలము సత్కర్మల చేతనే పొందటానికి వీలవుతుంది.

ఎక్కడకు పోయినప్పటికిని నేను మానవుడను అనే భావము మరచిపోకూడదు. నేను పశువు కాదా. నేను మాస్టరు. నేను కూలీ కాదు. ఇతరుల మాటలంతా

501068910

నన్ను అందులో ప్రవేశించటానికి నేను బానిసకాదు. నా conscience ను నేను follow చెయ్యాలి. నా సత్యాన్ని నేను గుర్తించాలి. నా ప్రతి జ్ఞానం నేను పాటించాలి. నా వాక్కును నేను నిలబెట్టుకోవాలి. ఈ రకమైన దీక్షలో వుండినవాడే నిజమైన మానవుడు. నీ యొక్క వాక్కు నీటి బుడగ వలె నట్లు మార్చుకోటము, నీ మనస్సును మరింత చంచలముగా మార్చుకోటము మానవత్వమును నిర్మూలము చేసుకోటము, పశుత్వమును పెంచుకోటము, దైవత్వమును విస్మరించటము, దానవత్వాన్ని స్వీకరించటము యిది యీనాటి చదువు. ఇది కాదు చదువు సంబంధము. యీ సరైన చదువు చెప్పించే నిమిత్తమై నేను యీ విద్యాసంస్థలు స్థాపించితినే గాని ఏదో వ్యాపారంగమైన దీనితో నేను ప్రారంభించలేదు. సత్యసాయి విద్యాసంస్థలు సత్రాలుగాని, చావిళ్లుగాని కాదు. ఏదో వచ్చిపోవటం, వచ్చి నేర్చుకోటం, నేర్చుకొని డిగ్రీలు తీసుకోటం వెళ్లిపోవటం కాదు. అందుకోసమే పిల్లలనుండి నయాపైస ఫీజు అందుకోటం లేదు. ఫ్రీ వారికి బోధిస్తున్నాము. కనుక మా ఆశయాలకు, మా పవిత్రతకు మా యొక్క manners కు, మా యొక్క behaviour కు, మా discipline కు మీకు సమ్మతంగా వుంటే మీరు వుండవచ్చు. మేము ఎవ్వరిని బలవంతముగా కోరటం లేదు. అట్లు లేని వారిని క్షణము కూడను మేము పెట్టుకోము. కారణమేమంటే మేము యిలాంటి పిల్లలను తయారు చేసే సత్రంగా మేము మార్చుకోకూడదు. యిద్దరు పిల్లలు చిక్కినా మాకు చాలు. ఆదర్శప్రాయులుగా వుండాలి. ఎక్కడను వెళ్లినా యీ సంస్థ యొక్క పేరును చక్కగా నిలబెట్టే వారుగా వుండాలి. తనకు గౌరవము సంస్థకు గౌరవము అందించేవారుగా వుంటుండాలి. ఇంతకాదా తల్లిదండ్రులకు తగిన బుద్ధి నేర్పాలి. తల్లిదండ్రులు నీకు విరుద్ధమైనది బోధిస్తే నాన్న యిది సరియైనది కాదు దీనిలో యీ సత్యము వుంది స్వామి బోధించేది మా మంచి కోసమే గాని చెడ్డకు కాదు అని వారికి కూడను నేర్పటానికి తగిన సిద్ధులుగా వుండాలి. ఒక్క ప్రహ్లాదుడు చిక్కితే కూడా మాకు చాలు. ఆ విధముగా తండ్రికి బోధించినవాడు ప్రహ్లాదుడు. తండ్రి స్వభావము చాలా చెడ్డది. నీ ఆశలు కేవలము కుమారుని నాశనం చేసేందుకు పుట్టినవి. నిజంగా నీవు తండ్రివైతే కుమారుని క్షేమము కోరాలిగాని కుమారుని దుర్మార్గము యేమాత్రము అభివృద్ధి చేర్చకూడదు. నేను సత్యమైన మార్గమును, సరియైన మార్గమును అనుసరిస్తున్నాను. దీనికంటె పవిత్రమైనది మరొకటి లేదు. ఆ విధమైన ధైర్యముతో వారికి బోధించటానికి తగిన కృషి చెయ్యాలి. అట్లు వుండినప్పుడే దేశము కూడా బాగుపడుతుంది. అట్లు కాకుండా అటు యిటు గడియారము పెండ్యులము మాదిరి తిరుగుతే నవ్వుదానికి తగిన వ్యక్తివి కానేరవు. కనుక మన యొక్క వేష భాషలయందుగాని, మన నడతలయందుగాని, మన మాటలయందుగాని, అన్నింటి యందు మనము ఆదర్శవంతమైన విద్యార్థులుగా తయారు కావాలి. కాకపోతే యీ విద్యలన్ని నిరుపయోగము.

మన భారతదేశములో లేని విద్యలు, భారతదేశములో లేని పవిత్రతలు యే దేశములో కూడా లేవు. కేవలము బిడ్డలను beggars గా మార్చివేస్తున్నారు

తల్లితండ్రులు. ఇష్టము వచ్చినట్లుంతా పోవటము, పంపించటము వారు పాడైపోయి వచ్చిన తరువాత కంటి ధారలు కార్చుకుంటూ విచారించటము. కనుక పిల్లలు చేసే ప్రతి పని కూడను మెచ్చుకునే తల్లితండ్రులు సరియైన వారు కాదు. చెడ్డపనులను, దుర్మార్గమును, దుశ్చింతలు దురాలోచనలను పెంచేటువంటి తల్లి తండ్రులు ఎలాంటి తల్లితండ్రులంటే ధృతరాష్ట్రుని వంటివారు. కుమారుని అభివృద్ధికి అడ్డుతగిలేవారు కేవలము హిరణ్యాకశిపుని వంటివారు. ఈనాడు కలియుగము లోపల హిరణ్యాకశిపుని వంటి తల్లితండ్రులు ధృతరాష్ట్రుని వంటి వారు తయారౌతున్నారు. కనుక యీనాటి విద్యార్థులందరు కేవలము నిరుపయోగులుగా మారిపోతున్నారు. ఎక్కడకు పోయినా కూడను విద్యార్థులయొక్క అలజడులు ఎంత అశాంతిని కలిగిస్తున్నాయి. దీనికి మూలకారణము తల్లితండ్రులే. ధృతరాష్ట్రులు, హిరణ్యకశిపులుగా తయారైపోతున్నారు. ఇంకా కొంత మంది తల్లులు కూడను మంథర కైకేయి మాదిరి అయిపోతున్నారు. ఇలాంటి తల్లితండ్రులు వుంటుంటే వారికి బుద్ధులు చెప్పేవారుగా తయారుకావాలి. ఆవిధముగా మార్చినవాడే ప్రహ్లాదుడు. మహా భాగవతమందు అంతకంటె గొప్పగాథ మరొకటి లేదు. సప్తమ స్కంధములో నుండిన ది ప్రహ్లాద చరిత్ర. ఆ ప్రహ్లాదుని విద్య, ప్రహ్లాదుని నడత, ప్రహ్లాదుని బోధ, ప్రహ్లాదుని పవిత్రత ఎన్నికష్టములు వచ్చినప్పటికిని యేమాత్రము దుఃఖించలేదు. విచారించలేదు. నాన్నగారు యేమంటారో యేమో అమ్మగారు యేమంటారో యేమో, నాన్నగారు బయలుకు పంపిస్తారో యేమో యీ భయములో వుండటం మంచిది కాదు. ఏమైనా అవనీ ప్రాణంపోనీ మనము సత్యానికి ప్రాణము ఇవ్వాలి. సత్యానికి మన జీవితము అంకితము గావాలి. అంతేగాని ప్రాణం పోతే పోతుంది. ఎప్పుడో ఒకరోజు ప్రాణం పోవలసిందే. ప్రాణము యేనాటికైనా పోవలసిందే. కాని సత్యానికి మనము అర్పితము చేద్దాము. ప్రహ్లాదుని ఎన్నికష్టాలు పెట్టాడు హిరణ్యకశిపుడు. కాని ఒక్కదానికైనా లోను చలించలేదు. హరిని తలచుకుంటూ ఆనందముగా కాలము గడిపాడు. గురువులు వచ్చి చెప్పారు హిరణ్యకశిపుని దగ్గర.

తన్ను నిశాచరులు పొడవ దైత్యకుమారుడు మాటి మాటికో
పన్నగశాయి! యో దనుజ భంజన! యో జగదీశ! యో మహా
పన్న శరణ్యా! యో నిఖిల పావన! యంచు నుతించుగాని తా
గన్నుల నీరు తేడు భయ కంప సమేతుడు గాడు భూవరా!

ఒక్కొక్క తూరి కొడుతున్నప్పుడు అబ్బా అబ్బా అని అనలేదు. హరిహరి అన్నాడు. కంట నీరు తేలేదు. ఆనందములో చిరునవ్వుతో వున్నాడు. భయము లేదు. ఏమాత్రము అతని ముఖములో ఎందుకోసం తన హృదయము నిండుకు భగవన్నామం నిండివుంటున్నది. నామము వున్నచోట భయమునకు అవకాశము లేదు. భయము ఎక్కడ వుందో అక్కడ తప్పువుంది. ఆ దోషములోని సమయములో భయమునకు అవకాశము లేదు. కనుక నీవు దోషరహితుడుగా వుండినప్పుడు నీలో యేమాత్రము భయము రాదు. స్వామి! మేము బలహీనులము మాకు శక్తి నివ్వండి

501068912

అన్నివిధములా మంచిగా నడిపించండి అని కోరుకోటం కూడా పెద్ద బలహీనమే. మనం weak అనే భావమునకు చోటు యివ్వకూడదు. మనం కేవలం పులి పిల్లలము కావాలి గాని పిల్లి పిల్లలుగా మనం భావించరాదు. కనుక ఆవిధమైన ధైర్యము తో ముందంజ వేయాలి సమాజములో. అప్పుడే మనము విజయమును సాధించగలము. దీనికి ధైర్యము కావాలి. బలహీనమంటావు మిగతా పన్నీ చేస్తున్నావు దానికి ఆ బలము ఎక్కడనుండి వస్తుంది. విరుద్ధమైన మార్గములో ధైర్యముగా ప్రవేశిస్తున్నావే నీకో ధైర్యము ఎక్కడనుండి వస్తుంది. కాబట్టి ధైర్యము వుంది కాని దానిని misuse చేస్తున్నావు. misuse చేయటంచేత కొన్నివిధములైన దురభ్యాసములకు గురైపోతున్నారు.

భగవంతుడు శక్తినిచ్చి చేయించుకోటానికి తనకేమి అవసరం లేదు. నీ నిమిత్తమై నీవు చేయవలసిందే గాని నా నిమిత్తము కాదు. నీవు మంచివాడవైతే నీకు గొప్ప కీర్తి వస్తుందిగాని నాకోసం కాదు. స్వామి యేనాడూ కూడను తనకోసం ఆశించడు. మీరు మంచి పేరు తెచ్చుకోవాలి. గుణవంతులు కావాలి. మన దేశమునకు మీరు ఆదర్శప్రాయులుగా నిల్వాలి. అదే నేను కోరేది గాని నాకు యేం మాత్రము ఆశ లేదు. స్వామి ఆశయాలకు తగినట్లుగా మిమ్మల్ని తయారు చెయ్యాలనేదే నాకు యే ఆశలు లేవు. మీ మంచియే నా ఆశయము. మీ పవిత్రమైన మార్గమే నా ఆశయము. అంతేగాని నాకు ప్రత్యేకమైన ఆశయములు ఒక్కటీ లేవు. నీవు మానవుడుగా పుట్టావు. నీకు స్వతంత్ర్యము వుంటున్నది. నీలో ఆత్మ వుంటుండాది. నీ ఆత్మ సంబంధమైన మార్గాన్ని నీవు అనుసరించు. అదియే స్వధర్మము. అదే ఆత్మధర్మము. స్వధర్మమంటే బ్రాహ్మణ ధర్మమో, క్షత్రియ ధర్మమో, వైశ్య ధర్మమో శూద్ర ధర్మమో కాదు. స్వధర్మ అదే ఆత్మ ధర్మము. పర ధర్మము అనగా యితరులను అనుసరించటము. పరులను అనుసరించటము వద్దు. నీ యొక్క కాన్షన్సు నీవు అనుసరించు. అదే స్వధర్మము. ఏమిటి నీవు చేయాలనుకున్నప్పటికి నీవు questionగా వేసుకో. మంచిదా చెడ్డదా యీ కార్యము నేను చేస్తే స్వామి సంతోషిస్తాడా కోప్పడతాడా, యీ పని చేయటం స్వామికి సంతోషమా కాదా ఈవిధముగా ప్రశ్నించుకుంటే అక్కడే నీకు answerలు చిక్కుతుంది. స్వామి కోరేది అంతా కూడను మంచి పేరు తెచ్చుకోవాలి. మంచినడతతో వుంటుండాలి. మంచి భావాలు పెంచుకోవాలి. సమాజమునకు మంచినందించాలి. అంతేగాని చెడ్డ మార్గములో నీవు ప్రవేశించమని, చెడ్డ మార్గమే నీ యొక్క జీవిత లక్ష్యమని ఏనాడు స్వామి బోధించటం లేదు. ఇలాంటి సత్యాన్ని గుర్తించుకుంటే చాలు. ఒకరు ఏకాంతముగా కూర్చుని స్వామి చెప్పినది మనకు మంచిదా చెడ్డదా అని నీకు నీవే ప్రశ్నించుకో. నీ ఆత్మనే నీకు సరియైన answerలు యిస్తుంది. అది మంచిది అని తెలిసినప్పుడు యితరుల మంచిని నీవు ఎందుకు అనుసరించాలి. ఇతరులను అనుసరించేవాడు slave. నీ conscienceకు నీవు ద్రోహము చేస్తున్నావు. నీవు దైవద్రోహివై పోతున్నావు. బయట వారు ఎవరు నీ మిత్రులు, జేబులో పైసావున్నంత వరకే నీకు మిత్రులు. నీ క్లాసులో కలసి చదివేంతవరకే మిత్రులు. తరువాత ఎవరికి ఎవరు. ఎవరు

ఎక్కడో వుంటారు. ఎవరితో ఎవరికి సంబంధము లేదు. ఏనాటికి నీ సంబంధము వదులని వాడు దైవము ఒక్కడే. తల్లి దూరముగా వచ్చు. తండ్రి దూరముగావచ్చు. పుత్రులైనా దూరము గావచ్చు. భార్యయైనా దూరము గావచ్చు. భర్త దూరము గావచ్చు భగవంతుడు దూరము కాడు. కనుక నిత్యసత్యమైన దివ్యత్వాన్ని దూరము చేసుకొని మిగతా వారంతా బంధుత్వ మనుకుంటే నిజమైన బంధుత్వము కానే కాదు. కనుక నీ సత్యాన్ని నీవు అనుసరించు.

భారతీయ సంస్కృతిలో సత్యంవద, ధర్మంచర రెండే రెండు ప్రధాన మైన సూత్రాలు. ఏమతమైనా ఏకులమైనా, ఏతెగయైనా విరుద్ధముగా చెప్పటానికి ఎవరికి అధికారము లేదు. మీరు సంయుచితమైన మార్గములో ప్రయాణము చేయకండి. మానవకులమనే దానిని పెంచుకోండి. ఈ మానవతా విలువలు పెంచుకోండి. అంతేగాని మన హాస్టలులో, మన కాలేజీలో వుండినంత వరకు ఒక రీతిగా నాటకం ఆడటం, బయటకు పోతూనే యింకొక రీతిగా పోవటము యీవిధమైనది మీకే చెడ్డ అవుతుంది గాని నాకే మాత్రము చెడ్డకాదు. ఇంత కాలము యిక్కడ వుండి స్వామికాలమును స్వామి ప్రేమను, స్వామి దయను యింత అనుభవించి మీరు కేవలము చెడ్డపేరును తెచ్చుకోటానికి ప్రయత్నిస్తున్నారే అనేదే నా బాధ. చెడ్డ పేరును తెచ్చుకోకండి. చెడ్డప్రవర్తన మీరు చేయకండి. చెడ్డ సంఘాన్ని మీరు చేరకండి. ఈ విధమైన మార్గము లో వుంటే మీరు గొప్పకీర్తి సంపాయించుకున్న వారౌతారు. అదే నిజమైన చదువు. Just books చదువుకోటం గొప్ప కాదు. డబ్బు లేక పోయినా మంచిదే యింటి యింటికి పోయి బిక్షము ఎత్తైనా జీవించవచ్చును గాని అందులో గౌరవము వుంటున్నది. నీవు ఎంతగొప్ప ఆఫీసరీ యైనప్పటికి నీయొద్దనే అధికారము గుర్తించి వచ్చి నమస్కారము అనవచ్చు. బయట తట్టుపోయి యిల్లాంటివారు అట్లాంటి వారు అని చెప్పుతుంటారు. నీకు యిచ్చేన మస్కారము డబ్బు కోసము యిస్తున్నారుగాని మానవత్వం కోసం యివ్వటం లేదు. మానవతా విలువలు లేకుండా ఎన్ని చదువులు చదివి యేమి ప్రయోజనము. యీ మానవతా విలువలు లేనివాడు మనిషే కాదు. గొప్ప కోటీశ్వరుడు కావచ్చు. ప్రైమినిష్టరు కావచ్చు పెద్ద ప్రెసిడెంటు గావచ్చు. ఒక్క తూరి foot ball పైకి ఎగిరి క్రింద పడినట్టుగా పడిపోతుంది. సమాజములో మనము గౌరవము సంపాయించుకోవాలి. సమాజములో మంచి పేరు తెచ్చుకోవాలి. ఎంత పీడించి పీడించి డబ్బు సంపాయించుకొని గొప్పవాడమనుకున్నా మరిటా అదిగొప్పతనమే కాదు హీనస్థితి. దాంట్లో యేమాత్రము అర్థం లేదు. మంచి పేరు తెచ్చుకోండి. ఎక్కడికి పోయినా చదువు మానినా చదువుకుంటూ వుండినా బయటకు పోతూనే యిష్టము వచ్చినట్లుగా ప్రవర్తించకూడదు. దుర్భాషల్లో ప్రవేశించకూడదు. పోతూనే త్రాగటాలు సిగరెట్లు బీడీలు ఎన్నివిధములుగాను వుంటుంది బయట students. వీరు స్టూడెంట్సా. కాదు. కాదు స్టుపిడ్సు. అలాంటి శిష్యులు యిక్కడ వుండటానికి వీలులేదు. ఎవరైనా సరే టీచర్సు అయినాసరే వార్డెను అయినాసరే యింకెవరైనా

501068914

ఏదో క్లాసు లోపల సరియైన క్రమశిక్షణలో మెలగకుండా పోతే తక్షణమే వాని సామానుతో బాటు బయటకు పంపించాలి. ప్రార్థనా సమయానికి సకాలంలో అందరూ వచ్చి చేరాలి. భోజన సమయంలోపల అందరూ ఒక్కతూరి కూడాలి. సమిష్టి భజన, సమిష్టి పూజ అందుకోసమనే బుద్ధుడు చెప్పాడు సమ్యక్ దృష్టి, సమ్యక్ వాక్కు, సమ్యక్ శ్రవణం, సమ్యక్ కర్మ అదే సహజమైన మార్గమన్నారు. అంతేగాని ఒక్కొక్కరు ఒక్కొక్కతూరి పోకూడదు. స్కూలుకు. అందరూ ఒక్కతూరి పోవాలి. అందరూ ఒక్కతూరి భోజనశాలలో ప్రవేశించాలి. విద్యాలయమని ఒక్కటి మాత్రమే కాదు. నాలుగు ఆలయాలు వుంటున్నాయి. ఒకటి విద్యాలయము, రెండవది వైద్యాలయము, మూడవది భోజనాలయము నాల్గవది ఏమిటి తెలుసునా దేవాలయము. దేవాలయము బయటకాదు వుండేది. తనలో వుంటున్నది. ఆ దేవాలయమును మాత్రము వదలకుండా యీ ఆలయములోపల మాత్రము సకాలములో సక్రమమైన రీతిలో discipline అనుసరించి నడుచుకోవాలి. discipline లేక ఏమి ప్రయోజనం.

తండ్రి అంటే గౌరవము లేదు. తండ్రి కొడుకు ఫ్రెండ్సు మాదిరి వుంటుంటారు. ఆ తండ్రికి సిగ్గు లేదు కొడుక్కి సిగ్గు లేదు. యీనాడు ఆధునిక విద్యలోపల పెద్ద freedom అని అనుకుంటున్నారు. freedom కాదు deaf and dumb. మూర్ఖత్వము. కొడుకు తండ్రిని చూస్తే గౌరవముగా అన్నివిధములా అణగి మణగి వుండాలి. అలాంటిది లేని కొడుకును shoot చేసినా తప్పు లేదు. అలాంటి కొడుకులు వుండకూడదు. అలాంటి కొడుకులుగా తయారు చేయకూడదు తండ్రులు. అప్పుడే నిజమైన భారత దేశము నిజమైన భారత దేశముగా నిలుస్తుంది. ప్రాచీన సాంప్రదాయమునకు తగినట్లుగా నిలుస్తుంది. ఆ నీతి, నిజాయితీలు రెండు లేకపోతే యేమి ప్రయోజనము. ఛీ! ఛీ! అది ఏమాత్రము పనికిరాదు. మన Institute పిల్లలంతా గౌరవాన్ని నిలుపుకోవాలి. ఇంటికి పోతూనే తల్లితండ్రులకు వినయ విధేయతలు చూపించాలి. చూపించటమే కాదు మెలగాలి ఆ రీతిగా. ఈనాడు నీ తల్లితండ్రులకు తగిన గౌరవమిస్తే రేపు నీ బిడ్డలు నీకు గౌరవమిస్తారు కన్న తల్లి తండ్రులకే గౌరవమివ్వలేని బిడ్డలు వీరు ఎందుకు పుట్టారు. కనుక వీరు బిడ్డలుగారు. బిడ్డలను యిట్లా పెంచాలని తెలుసుకొని బిడ్డలను కనండి. లేకపోతే ఎందుకు. పందికూడా పది పందులు పుడుతున్నాయి. ఒక్కతూరి. ఏమి ప్రయోజనం. అవేయింకా మేలు తల్లిని అనుసరించి పోతుంటాయి. ఈనాటి మానవుడు తల్లిని అనుసరించడు తండ్రిని అనుసరించడు. పందికంటె హీనమై పోతున్నారు. అలాంటి చిక్కునే మాత్రము తెచ్చుకోకండి. సత్యసాయి యిన్స్టిట్యూట్ చదివే పిల్లలందరు కూడను సరైన నీతి నిజాయితీలతో మెలగాలి. మన behaviour సరిగా వుంటుండాలి. మన manners సరిగా వుంటుండాలి. discipline సరిగా వుంటుండాలి. యీ మూడు లేక man కాదు. The Proper Study of mankind is man. ఎంత వుంటే అంత చాలు మనకు. గౌరవంగా బ్రతకాలి. మనగౌరవము ధనముతో వచ్చేది కాదు. గుణముతో వచ్చేది. గుణపోషణ చెయ్యాలి. కాని ధనపోష

501068915

ణ కాదు. గుణమును పెంచుకోటానికి తగిన ప్రయత్నము చెయ్యాలని నేను ఆశిస్తున్నాను. దానికి తగిన ప్రోత్సాహ ఉత్సాహములు గురువులు కూడను వారు ఆచరించి వారు కూడ తగిన ప్రబోధలు చేయటానికి కంకణము కట్టుకోవాలి.

నిజముగా మీరు గ్రంథములో వున్నపాఠములు చెప్పటముకాదు గొప్పతనము. తెల్లవారి మొదలు రాత్రి వరకు వారి నడత ఎట్లావుంది, వారి వేషాలు ఎట్లావున్నాయి, వారు యేవిధమైన study చేస్తున్నారు దానిపైనే మీరు చక్కని concentration చేస్తే అదే నిజమైన teaching. ఏవిధంగా మాటాడుతున్నారు. ఏవిధంగా నడుస్తున్నారు. ఏవిధంగా చదువుతున్నారు, ఏవిధంగా తింటున్నారు యివన్నీ కూడను teachers watch చెయ్యాలి. daily హాల్లో పిల్లలు భోజనము చేస్తుంటే చిన్నపిల్లలు తింటునట్లు తింటున్నారు. ఆ తినేది కూడను విద్యనే. అది కూడను చక్కగా నేర్పించాలి. క్రింద పడకుండా అన్నం వేస్ట్ కాకుండా చక్కగా నమిలి తినాలని వారికి బోధించాలి. మనుష్యులు భుజించినట్లు భుజించాలి. కుక్క భుజించినట్లు భుజించకూడదు. పరిశుభ్రముగా వుంటుండాలి. మనము భోజనము చేసిన చోటుకూడా పరిశుద్ధముగా వుండాలి. మన bath rooms కూడను చక్కగా పరిశుద్ధముగా వుండాలి. మనము బహిర్ముఖముగా ఎంత శుభ్రముగా వుంటామో లోపల కూడ అంత శుభ్రముగా వుండాలి. మన లోపల పరియైన శుద్ధము లేకపోవటం వల్లనే బయట కూడా అశుద్ధిగా వుంటుంన్నది. Reflection of Inner being. పిల్లల్ని బాగా చక్కగా ప్రశ్నలు వేస్తాం. లోపల స్నానాలు కూడా చేయం. చాలా తప్పు దీని వల్ల dirty thoughts అంతా develop అవుతాయి. ఎందుకంటే లోపల dirty గా వుంటున్నది. ఆరోగ్యమైన దేహములో ఆరోగ్యమైన గుణములు పుడుతూ వుంటాయి. మనము పండ్లతోముకోటం కూడా పరిశుద్ధముగా వుంటుండాలి. చక్కగా పరిశుద్ధముగా వుంటే యింకా పదితూర్లు వానిలో మాట్లాడ బుద్ధి అవుతుంది. కాని వారు బ్రష్ చేయకుండా పాత వాడుయిట్లా వస్తే మనము యిట్లా పోవాలి. శుభ్రత ఆరోగ్యమునకు గుర్తు. కనుకనే ప్రతి ఒక్క విషయములో పరిశుద్ధముగా వుంటుండాలి. అప్పుడే చిత్తశుద్ధి కలుగుతుంది. ఎక్కడ చూచినా గలీజుగా వుంటుంటే చిత్రము యేమాత్రము గలీజు కాకుండా వుంటుందా. తలకు కూడా తగిన సంస్కారము చేసుకోవాలి. oil పెట్టాలి. student గా వున్నాం ఆ age లో ఎట్లా వుండాలో ఆవిధంగా గౌరవంగా వుండాలి. అంతేగాని అంతా యిమిటేషన్ వారిలో వారిలా చూచుకొని పోతుంటే మనము కుక్కలు మాదిరి తయారై పోతాము. మనము dogs కాకూడదు. Gods కావాలి. చక్కగా చదవండి. మంచి మార్కులు తెచ్చుకోండి. ప్రాపంచికమైన విద్యలు వుండవలసిందే. ఇది లక్ష్యము మాత్రము పారమార్థిక లక్ష్యములో ప్రాపంచిక విద్యలు చదవాలి. అప్పుడే నిజమైన విద్యార్థులమవుతాము. విద్యకు వినయము ప్రధానమైనది. ఈ వినయమే లేకపోతే యిది విద్యకు సంబంధించినది కాదు. మనము ఎవరైనా పెద్దలతో మాట్లాడేటప్పుడు చాలా వినయముగా మాట్లాడాలి. పెద్దలు ఎవరైనా వుంటే వారి ముందు నడచేటప్పుడు చాలా

501068916

వినయంగా నడచాలి.

పూర్వము గురుకులములో యే విధంగా తయారయ్యేవారు. ఆ గురుకులపద్ధతి రావాలనే వుద్దేశ్యము తోనే నేను యిక్కడ విద్యాసంస్థలు ప్రారంభించాము. ఆనాడు భిక్షమెత్తి అనుభవించేవారు. ఇక్కడ యేమీ లేదు. కావలసినన్ని సుఖములు కావలసినన్ని అనుకూలములు అన్ని వుంటున్నాయి. పిల్లలు మంచి వారే. కాని నా వుద్దేశ్యములో యేమంటే యింటి దగ్గర తల్లి తండ్రులు పాడు చేసి పెడుతున్నారు. wardens కాని teachers గాని ఎల్లవేళల వాని యొక్క behaviour వాని యొక్క మార్కులుగాని నడతలుగాని యివన్నీ తల్లితండ్రులకు ఎప్పటికప్పుడు తెలుపుతూ వుండండి. వారు యేమైనా పని లేక పోతే తల్లి తండ్రులకు కూడా వ్రాయవలసిందే మనము. చుకు బుద్ధి రాదా. పిల్లల్ని చంపుకుంటున్నారు. యిది సరియైనది కాదు. మీరు సరియైన మార్గములో పెట్టాలని వారికి కూడా బోధించాలి. ప్రేమ ప్రేమ అంటే ధృతరాష్ట్రుని ప్రేమ కాదు మనకు వుండవలసినది. దశరథుని ప్రేమ కావాలి. కుమారుని విడచి ప్రాణమే విడిచినాడు పాపం. అలాంటి ఆదర్శవంతమైన పిల్లలుగా వుండాలి. అంతే నేను కోరేది.

ప్రతి విషయమునందు సరైన నడత, మాట, ప్రవర్తన వుండాలి. ముందు వేరు వెనుక వేరుగా వుండకండి. ఇక్కడ వుండినా యింటి దగ్గర వుండినా ఒకే నడతగా వుంటుండాలి. అటు ఒకరకంగా యిటు ఒకరకంగా వుంటుంటే యిది డ్రామా డాన్సు మాదిరి అయిపోతుంది. స్టేజి మీద ఒకటి యాక్టు చేయవలసి వచ్చినప్పుడు ఒక వేషం వేయవలసి వస్తుంది. స్టేజి వెనుకకు పోతూనే యింకొక యాక్టు చేయవలసి వస్తుంది. కాబట్టి యాక్టరుగా వుండకు. జీవితము ఒక యాక్టింగ్. కాని మానవత్వంగానే మనము వుండాలి. మానవుడుగా మనము ప్రవర్తించాలి. ఏ వేషాలు నీవు నేర్చుకోకు. యీ విధంగా వుంటుండి సరైన కీర్తి సంపాయించుకొని institute కి కూడా కీర్తి సంపాయించండి.

విద్యార్థులారా! మీరు ముఖ్యముగా నేర్చుకోవలసినది. ఏ బ్రహ్మహత్యాపాతకమునకైనా దోష పరిహారము వుంటుండాది. గోహత్యాపాతకమునకైనా పరిహారము వుంటున్నాది. స్త్రీహత్యాపాతకమునకైనా పరిహారము వుంటున్నాది. వేదరహితమైన కర్మలకు కూడా పరిహారము వుంటున్నాది. కాని కృతజ్ఞత లేకుండా కృతఘ్నుడైపోతే దానికి పరిహారము లేదు. gratitude లేక పోయినా పరవాలేదు. కాని కృతఘ్నుడు కాకూడదు. అది మాత్రం వుండకూడదు. కృతఘ్నుడుగా వుంటుంటే నీవు చచ్చేంత వరకు యీ పాపం తప్పంది కాదు. ఇది మహాపాతకం. నిజమైన కృతజ్ఞతను మనం పెంచుకోవలెను. ఇంతకాలము స్వామి ఒక నయాపైసా తీసుకోకుండా free education. ఎక్కడైనా ప్రపంచములో వుంటున్నదా. లైబ్రరీ షెజు, వెటర్నరీ షెజు, మెడికల్ షెజు, ఫ్యాషన్ షెజు లేదే. ఎందుకోసము యిన్నాళ్ళి చదివిస్తున్నాము. కొంతమందైనా మంచిపిల్లలు తయారౌతారే. దేశము బాగుపడుతుందని. ఈనాడు బయట ప్రదేశమునకు పోతే LKG లో చేరటానికి ఐదువేల రూపాయలు కట్టాలి. అక్కడ డబ్బు తీసుకుని చెప్పే దానిలోనే మీరు చక్కగా వుంటున్నారు. నేను యింత

freeగా మా బిడ్డలుగా చూసుకొని చెబుతే కూడను gratitude లేకుండా పోతున్నారు. అది లేని వాడు మనిషి కాదు. రాక్షసులకంటె హీనమైపోతాడు. అలాంటి రాక్షసులుగా తయారు కాకండి. మంచి మానవులుగా తయారుకండి. ఆదర్శమానవులుగా తయారుకండి. అదే మా కోరేటువంటిది. దీని మాత్రము మనస్సులో నిరంతరము స్మరిస్తూ రావాలి. నేను కృతజ్ఞుడుగా వున్నానా లేదా అని క్షణక్షణము యోచించుకుంటూ రావాలి. విద్యావంతులనే అహంకారమునకు మీరు చోటు ఇవ్వవద్దండి. 'O' grade వచ్చిందని యే మాత్రం అహంకారమునకు అవకాశం ఇవ్వకండి. ఈ 'O' grade 'A' grade నేను చూడటం లేదు. రానీ రాకపోనీ నీ మనస్సు పరిశుద్ధము గా వుంటె అదే పెద్ద grade. ఆ గ్రేడు లేక యీ గ్రేడు వచ్చి యేమి లాభము. గ్రేడు నేను ఎప్పుడూ ఆశించను. మంచి గుణవంతుడు కావాలి. అమృత పుత్రుడు అని పేరు తెచ్చుకోవాలి. ఆ పేరు తెచ్చుకోటానికి తగిన ప్రయత్నం చేయండి.